Registered No. HSE/49.

[Price : Rs.2-00 Paise

సత్యమేవ జయతే

ఆంధ్రప్రదేశ్ రాజపత్రము

# THE ANDHRA PRADESH GAZETTE

## PART IV-A EXTRAORDINARY

## PUBLISHED BY AUTHORITY

No. 18 ] AMARAVATI, FRIDAY, 16th SEPTEMBER, 2022.

## ANDHRA PRADESH BILLS

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

The following Bill was introduced in the Andhra Pradesh Legislative Assembly on 16th September, 2022.

### L. A. Bill No. 18 of 2022

### A BILL FURTHER TO AMEND THE RAJIV GANDHI UNIVERSITY OF KNOWLEDGE TECHNOLOGIES ACT, 2008.

Be it enacted by the legislature of the State of Andhra Pradesh in the Seventy Third Year of Republic of India as follows,-

Short title and commencement.

**1.(1)** This Act may be called the Rajiv Gandhi University of Knowledge Technologies (Amendment) Act, 2022.

(2) It shall come into force on such date as the Government may, by notification in the Official Gazette, appoint.

Amendment of Section 5 Act No. 18 of 2008

**2** . In the Rajiv Gandhi University of Knowledge Technologies Act, 2008 (hereinafter referred to as the Principal Act), in section 5, in sub-section (2), after clause (xiii), the following clauses shall be added, namely;

(xiv) to institute and establish or abolish professorships, readerships, lectureships and any other such offices required by the institute, to appoint persons to such posts, to remove persons from such posts and to prescribe the conditions of service training relating to such offices;

(xv) to institute and establish or abolish such administrative offices as may be required, to appoint persons to such offices, to remove persons from such offices and to prescribe the conditions of service training relating to such offices.".

Amendment of Section 9

3. In the Principal Act, in section 9, clauses (iv) and (viii) shall be omitted.

Amendment of Section 26

4. In the Principal Act, in section 26, in the opening paragraph, for the words "Executive Committee", the words "Governing Council" shall be substituted.

## STATEMENT OF OBJECTS AND REASONS

The Government of Andhra Pradesh has enacted the Andhra Pradesh State Educational Institutions (Reservation in Teachers' Cadre) Act 2021 (Act No 19 of 2021) to treat University, as single unit for the purpose of reservation of posts in direct recruitment in Teachers' Cadre. However, with regard to the appointment of teachers in RGUKT, the power to recruit faculty has been given to the respective constituent institutes as per the RGUKT Act 2008.

As such, there is a need to transfer the powers of faculty recruitment from the Executive Council of the respective constituent institute to the Governing Council of RGUKT in order to facilitate university level recruitment.

Therefore, it is proposed to amend Sections 5, 9 and 26 of the Rajiv Gandhi University of Knowledge Technologies Act, 2008 to give effect to the provisions of Andhra Pradesh State Educational Institutions (Reservation in Teachers' Cadre) Act 2021.

This Bill seeks to give effect to the above decision

**BOTCHA SATYANARAYANA,**
*Minister for Education*

**MEMORANDUM UNDER RULE 95 OF THE RULES OF PROCEDURE AND CONDUCT OF BUSINESS IN THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY**

The Rajiv Gandhi University of Knowledge Technologies (Amendment) Bill, 2022, after it is passed by the Legislature of the State may be submitted to the Governor for his assent under article 200 of the Constitution of India.

**BOTCHA SATYANARAYANA,**
*Minister for Education.*

**P. BALAKRISHNAMACHARYULU,**
*Secretary to State Legislature.*

## ఆంధ్రప్రదేశ్ బిల్లులు

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ఈ క్రింది బిల్లు ఆంధ్రప్రదేశ్ శాసనసభలో 2022, సెప్టెంబర్ నెల, 16వ తేదీన ప్రవేశపెట్టబడినది.

## 2022లోని 18వ శాసనసభ బిల్లు

**రాజీవ్‌గాంధీ విజ్ఞాన సాంకేతికతల విశ్వవిద్యాలయ చట్టము, 2008ను ఇంకనూ సవరించుటకైన బిల్లు.**

భారత ప్రజారాజ్యపు డెబ్బై మూడవ సంవత్సరములో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనమండలిచే ఈ క్రింది విధముగా శాసనము చేయబడినది:-

సంగ్రహనామము మరియు ప్రారంభము.

1. (1) ఈ చట్టమును రాజీవ్‌గాంధీ విజ్ఞాన సాంకేతికతల విశ్వవిద్యాలయ (సవరణ) చట్టము, 2022 అని పేర్కొనవచ్చును.

(2) ఇది, ప్రభుత్వము అధికారిక గెజెటులో అధిసూచన ద్వారా నియతము చేయునట్టి తేదీన అమలులోనికి వచ్చును.

5వ పరిచ్ఛేదమునకు సవరణ.

2008లోని 18వ చట్టము.

2. రాజీవ్‌గాంధీ విజ్ఞాన సాంకేతికతల విశ్వవిద్యాలయ చట్టము, 2008 (ఇందు ఇక మీదట ప్రధాన చట్టమని పేర్కొనబడు)లోని 5వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (2)లో ఖండము (xiii) తరువాత ఈ క్రింది ఖండములను చేర్చవలెను, అవేవనగా,-

"(xiv) సంస్థకు అవసరమైన ప్రొఫెసర్ షిప్పులు, రీడర్ షిప్పులు, లెక్చరర్ షిప్పులు మరియు ఏవేని అట్టి ఇతర పదవులను ప్రారంభించుటకు మరియు ఏర్పాటు చేయుటకు లేదా రద్దు చేయుటకు, అట్టి పదవులకు వ్యక్తులను నియమించుటకు, అట్టి పదవుల నుండి వ్యక్తులను తొలగించుటకు మరియు అట్టి పదవులకు సంబంధించిన సర్వీసు శిక్షణ షరతులను విహితపరచుటకు;

(xv) అవసరమగునట్టి పరిపాలక పదవులను ప్రారంభించుటకు మరియు ఏర్పాటు చేయుటకు లేదా రద్దు చేయుటకు, అట్టి పదవులకు వ్యక్తులను నియమించుటకు, అట్టి పదవుల నుండి వ్యక్తులను తొలగించుటకు మరియు అట్టి పదవులకు సంబంధించిన సర్వీసు శిక్షణ షరతులను విహితపరచుటకు.".

9వ పరిచ్ఛేదమునకు సవరణ.

3. ప్రధాన చట్టపు 9వ పరిచ్ఛేదములోని ఖండములు (iv) మరియు (viii)లను వదిలివేయవలెను.

26వ పరిచ్ఛేదమునకు సవరణ.

4. ప్రధాన చట్టపు 26వ పరిచ్ఛేదములోని ప్రారంభపు పేరాగ్రాఫ్‌లో "కార్యనిర్వాహక కమిటీ" అను పదములకు బదులుగా "పాలక మండలి" అను పదములను ఉంచవలెను.

## ఉద్దేశాలు - కారణాలు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము, అధ్యాపక శ్రేణిలో ప్రత్యక్ష నియామక పదవుల రిజర్వేషను యొక్క ప్రయోజనము నిమిత్తము విశ్వవిద్యాలయమును ఏకైక యూనిటుగా పరిగణించుటకుగాను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యా సంస్థల (అధ్యాపకుల శ్రేణిలో రిజర్వేషన్) చట్టము, 2021 (2021లోని 19వ చట్టము)ను చేసినది. అయినప్పటికీ ఆర్‌జియుకెటిలో అధ్యాపకుల నియామకమునకు సంబంధించి ఆర్‌జియుకెటి చట్టము, 2008 ప్రకారము ఫ్యాకల్టీ యొక్క నియామక అధికారము సంబంధిత నియామక సంస్థలకు ఇవ్వబడినది.

విశ్వవిద్యాలయ స్థాయిలో నియామకమును సులభతరం చేయుటకు ఫ్యాకల్టీ నియామక అధికారములను సంబంధిత నియామక సంస్థ యొక్క కార్యనిర్వాహక మండలి నుండి ఆర్‌జియుకెటి యొక్క పాలకమండలికి బదిలీ చేయవలసిన అవసరమున్నది.

అందుచేత, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యా సంస్థల (అధ్యాపకుల శ్రేణిలో రిజర్వేషన్) చట్టము, 2021 యొక్క నిబంధనలను అమలుపరచుటకుగాను రాజీవ్‌గాంధీ విజ్ఞాన సాంకేతికతల విశ్వవిద్యాలయ చట్టము, 2008 యొక్క పరిచ్ఛేదములు 5, 9 మరియు 26ను సవరించుటకు ప్రతిపాదించబడినది.

ఈ బిల్లు పై నిర్ణయమును అమలుపరచుటకు ఉద్దేశిస్తున్నది.

బొత్స సత్యనారాయణ,
విద్యాశాఖ మంత్రి.

**ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాప ప్రక్రియ మరియు నిర్వహణ నియమావళిలోని 95వ నియమము క్రింద వివరణ.**

రాజీవ్‌గాంధీ విజ్ఞాన సాంకేతికతల విశ్వవిద్యాలయ (సవరణ) బిల్లు, 2022ను రాష్ట్ర శాసనమండలి ఆమోదించిన పిమ్మట భారత సంవిధానములోని 200వ అనుచ్ఛేదము క్రింద అనుమతి నిమిత్తము గవర్నరుకు సమర్పించవలెను.

బొత్స సత్యనారాయణ,
విద్యాశాఖ మంత్రి.

**పి. బాలకృష్ణమాచార్యులు,**
రాష్ట్ర శాసన మండలి కార్యదర్శి.

Printed by the Commissioner of Printing at A.P. Legislative Assembly Printing Press, Amaravati.